క్లుప్తంగా

ఎమ్మెల్యే కేపీని సన్మానించిన దళిత సంఘాలు



ఎమ్మెల్యే కేపీని సన్మానిస్తున్న దళిత సంఘాల నాయకులు

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో అంబేడ్కర్ భవన్ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో దళిత సంఘాల నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ నెల 12న మార్కాపురం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అంబేడ్కర్ భవన్ మంజూరు చేయించడంపై దళిత సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, నాయకులు మురారి వెంకటేశ్వర్లు, హర్షిత బాబి, శ్రీనివాసులు, సతీష్, కురాటి చెన్నకేశవులు, సుస్మిత భూషన్‌కుమారి, సిరాజ్, వరప్రసాద్, రవి, ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య విద్యార్థినికి బంగారు పతకం

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని కళ్యాణిబాయి చేతిరాతలో బంగారు పథకం సాధించటం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్యేల్‌జోబ్ అభినందనలు తెలిపారు. పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు ఎ గ్రేడ్ సాధించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ లాలయ్య, డిప్యూటీ వార్డన్ సునీత తదితరులు అభినందించారు.

జగనన్నే మా భవిష్యత్

పొదిలి: స్థానిక సచివాలయం-1 పరిధిలోని ఐదో వార్డులో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ఫిరోజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంక్షేమ లబ్ధిని వివరించి ప్రజాభిప్రాయాన్ని నమోదు చేశారు. అనంతరం గృహాలకు స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీఐ, ఎస్సై

కంభం: జెడ్పీటీసీ మాజీ సభ్యుడు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ శుక్రవారం సాయంత్రం రంజాన్ మాసం పురస్కరించుకొని ఇఫ్తార్ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. స్థానిక సీఐ యం.రాజేష్, ఎస్సై నాగమల్లేశ్వరరావు ఇఫ్తార్ లో పాల్గొని అల్పాహారం స్వీకరించారు. రంజాన్ మాసంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

నూతన ఎస్‌ఐని కలిసిన ఏఎంసీ చైర్మన్

పుల్లలచెరువు: నూతనంగా విధుల్లో చేరిన ఎస్‌ఐ వై. శ్రీహరిని వై. పాలెం మార్కెట్ యార్డు చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి శుక్రవారం పోలీసుస్టేషన్‌లో కలిసి అభినందనలు తెలిపారు. ఎంపీపీ లాజర్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, వీరారెడ్డి, కాశయ్య, బుల్లెట్‌నాయుడు, వాసు, హనుమంతరావు ఎస్‌ఐని కలిసి శాలువలతో సన్మానించారు.

110 మంది రక్తదానం

మార్కాపురం టౌన్: రక్తదాతలే ప్రాణదాతలుగా నిలుస్తారని డాక్టర్ పగడాల లక్ష్మీరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి తిరునాళ్ల సందర్భంగా అరుణాచల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫౌండర్ పగడాల లక్ష్మీరెడ్డి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 110 మంది పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుడు అంబేడ్కర్



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, నాయకులు



గిద్దలూరు: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అన్నా, వైఎస్సార్ సీపీ నాయకులు

మార్కాపురం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను శుక్రవారం మార్కాపురం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కేపి నాగార్జునరెడ్డి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు, ఎస్సై శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

➤ జార్జి గ్రూపు విద్యాసంస్థల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో, ఏ1 గ్లోబల్ కాలేజీలో చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్ ఆధ్వర్యంలో, వీహెచ్‌ఆర్ కాలేజీలో చైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఎస్టీయూ ఆధ్వర్యంలో విద్యార్థులకు అంబేడ్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీవైఎంహెచ్‌ఓ రాహుల్, కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పొదిలి: స్థానిక ఏబీఎం పాఠశాల వద్ద దళిత నాయకులు పులుకూరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో, నేతపాలెం యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని సీఐ కే.రాఘవేంద్ర, ఎస్సై మల్లికార్జున ప్రారంభించారు. ధర్నాసి పెద్దన్న ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి సీఐ, ఎస్సై నివాళులర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది నివాళులర్పించారు.

కొనకనమిట్ల: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, డాక్టర్ ఎస్సీ బాలయ్య, ఎస్సై దీపిక, వాగుమడుగు సర్పంచ్ భూదాల కమలాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొనకనమిట్లలో అంబేడ్కర్ ఉత్సవ కమిటీ సభ్యుడు పిల్లి బాలనరసయ్య అధ్యక్షతన అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి,



తాళ్లూరు: వెల్లంపల్లి రోడ్‌లో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్, అధికారులు



దర్శి : మాట్లాడుతున్న వక్తలు, పాల్గొన్న డీఎస్పీ, ఎస్సీ కమీషన్ సభ్యులు

ఎంపీటీసీ కల్లం సుబ్బమ్మ దిబ్బారెడ్డి, పార్టీ నేతలు చిరుగూరి కోటేశ్వరరావు, మంచికల చినకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులో నెహ్రూ యూత్, అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మురారి, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్‌అలీ, సర్పంచ్ పి.వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, తహసీల్దార్ వరకుమార్, ఏపీఎం పిచ్చయ్య, నెహ్రూ యూత్ అధ్యక్షుడు పుల్లయ్య, చింతగుంట్ల చిన్ని, మెండెం కాశీరావు, ఈ.వెంకటయ్య, నాగేంద్ర, రైతు సంఘం నాయకులు పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వివిధ దళిత సంఘాలు, బీసీ సంఘాలకు చెందిన నాయకులు, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఐ.వి.సుబ్బారావు, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, రాములు నాయక్, ఎస్.వి జయకుమార్, బి.బాలచెన్నయ్య, యాపర్తి వీరయ్య పాల్గొన్నారు.

పెద్దారవీడు: సుంకేసుల, పెద్దారవీడు, గొబ్బూరు, కలనూతల, తదితర సచివాలయాల్లో, స్థానిక వెలుగు కార్యాలయాల్లో నివాళులర్పించారు. సర్పంచులు గుడ్డెపోగు రమేష్, దుగ్గెం చెన్నమ్మ, అంగిరేకుల ఆదినారాయణ, కొర్ర భూలక్ష్మి, ఎంపీటీసీ భూతపాటి అబ్రావతి, ఏపీఎం శ్రీనివాసులు, దూదేకుల కాశయ్య, కోటకొండ నాగమణి, పాల్గొన్నారు.

పుల్లలచెరువు: ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండలపార్టీ కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి నివాళులర్పించారు. ఎంపీపీ లాజర్, ఎంపీటీసీ రాములు, సర్పంచ్‌లు ఓబులేసు, కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రఘు, కాశయ్య, కోటేశ్వరరావు, క్రిష్ణయ్య, యిదెమ్మ, శ్రీను, చెన్నకేశవులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: సర్పంచ్ చిత్తూరి హారిక పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంటా రమణారెడ్డి, వెన్నా కాశిరెడ్డి, గుమ్మా యల్లేష్, జోగి వెంకటనారాయణ, ఎస్సై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య, ఎంపీడీఓ మరియదాసు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు మాట్లాడారు. ఆయన అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించాలన్నారు.

గిద్దలూరు రూరల్: స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్లబ్ రోడ్డులో గల డా.అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత జయంతిని ఘనంగా జరుపుకోవాలని కోరారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జెడ్పీటీసీ బుడతా మధుసూదనరావు, వైఎస్సార్ సీపీ క్రిష్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు గోన రంజిత్‌కుమార్, వైస్ చైర్మన్ ఆర్.డి.రామక్రిష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు. యూటీఎఫ్ నాయకుడు మొర్రి పిచ్చియ్య యాదవ్, కె.ఎస్.పల్లె పి.హెచ్.సి వైద్యాధికారి నాయబ్ రసూల్, చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చిన్న బాలయ్య మెమోరియల్ ట్రస్టు వారు రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కొమరోలు: అంబేడ్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. కొమరోలులోని సచివాలయంలో నివాళులర్పించారు. గోపాలునిపల్లెలో నూతనంగా నిర్మించిన అంబేడ్కర్ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, సర్పంచ్ దండు శశికళ, వైస్ ఎంపీపీ షేక్ మాలాలి, ఎంపీటీసీ తిరుమలరాజు, సుభాని, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, సారె జనార్దన్ నాయుడు, వెంగయ్యచౌదరి, గజ్జలకొండ వెంకటేశ్వర్లు, రమణయ్య పాల్గొన్నారు. తహసిల్దార్ రమాదేవి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నివాళులర్పించారు.

కంభం: షెడ్యూల్డు కులాల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు, స్థానిక ఎస్సై యం. రాజేష్, ఎస్సై నాగమల్లేశ్వరరావు, కందులాపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ (రజని) నివాళులర్పించారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, జెడ్పీటీసీ కొత్తపల్లిజ్యోతి, సర్పంచులు పల్నాటి బోడయ్య, మహబూబ్ పీరా, ఎంపీటీసీలు ఆనందర్, రఫి, నాగరాజు, సూపరింటెండెంట్ మస్తాన్ వలి, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఏపీఓ ఏడుకొండలు పూల మాలలు వేశారు.

బేస్తవారిపేట: ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు బూదాల ఆనంద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ ఆశయ సాధనసమితి రాష్ట్ర అధ్యక్షుడు గుర్ల చిన్న సుబ్బయ్య, ఎమ్మార్పీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి షాలెం రాజు, మాజీ జెడ్పీటీసీ తాతపూడి ఐజయ్య, తహసీల్దార్ శాంతి, ఎంపీడీఓ ఎస్. చెన్నకేశవరెడ్డి, ఎస్సై మాధవరావు, ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. బుద్దుల ప్రేమానంద్, కొఠారు రామకృష్ణ, వెలుగొండయ్య, సీహెచ్ రమేష్, బి. రవి, రవితేజ, జయరాజ్, అమృతరాజు పాల్గొన్నారు.

తాళ్లూరు: ఎంపీడీఓ కార్యాలయంలో, వెల్లంపల్లి రోడ్‌లో, ఎస్సీ కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, వైస్ ఎంపీపీలు ఐ. వెంకటేశ్వరరెడ్డి, ఎంఎన్‌పీ నాగార్జున రెడ్డి, సర్పంచులు మేకల చార్లెస్ సర్జన్, వలి, కోఆప్షన్‌మెంబర్ కరిముల్లా, ఎంపీడీఓ వజ్జా శ్రీనివాసరావు, ఎంఈఓ జి. సుబ్బయ్య, ఈఓఆర్డీ ఎన్‌యూ ప్రసన్నకుమార్, అనపర్తి ఆదాం, ప్రకాశం నివాళులర్పించారు. తాళ్లూరులో దార అంజయ్య ఆధ్వర్యంలో, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై మోహనరావు నివాళులర్పించారు.

కురిచేడు: డాక్టర్ భీమ్‌రావ్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా జగన్‌మోహనరెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ కాలనీకి చెందిన వారి ఆకాంక్ష మేరకు నుసుం వెలుగొండారెడ్డి అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేసి అనంతరం సమావేశం నిర్వహించారు. బొమ్మతోటి చెన్నకేశవులు, కంభంపాటి చిన్న సామేలు, ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, విగ్రహ దాత నుసుం వెలుగొండారెడ్డి, షేక్ సైదా, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, బుల్లం వెంకట నర్సయ్య, అవుల వెంకటరెడ్డి, వడ్డె మాలకొండయ్య, దోరెపల్లి రామయ్య, బుట్టి ఏసుపాదం, మాలపోలు రమణయ్య, ఇందూరి గురవారెడ్డి, కొలూరి నర్సింహులు, అంకె కృష్ణ, ఏలియా తదితరులు పాల్గొన్నారు. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, ఎంపీటీసీ బుల్లం వెంకటనర్సయ్య, ఎంపీడీఓ వసంతరావు నాయక్, ఎస్సై యం. దేవకుమార్, ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు దోరేపల్లి రామయ్య, కంభంపాటి చిన్న సామేలు, కంభంపాటి జడ్సన్, కోలా సంతోష్‌కుమార్, కంభంపాటి మాణిక్యరావు, దోరేపల్లి చిన్న నాసరయ్య నివాళులర్పించారు.

దొనకొండ: ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్ , ఎంపీడీఓ వి.వసంతరావు నాయక్, మండల విద్యాధికారి ఎస్.సాంబశివరావు, సర్పంచ్ గ్రేస్‌కుమారి దేవానంద్, కార్యదర్శి పి.క్రిష్ణమూర్తి నివాళులర్పించారు. సర్పంచ్‌లు మిండాల నాగయ్య, వెంకటేశ్వర్లు, దొనకొండ వైస్ సర్పంచ్ ఇమ్రాన్‌ఖాన్, షేక్. సలీమ్, కోఆప్షన్ సభ్యులు షేక్.గఫార్, ఎంపీటీసీ ఇరిగినబోయిన శ్రీనివాసులు, గుంటు అజయ్, పాతకోట కోటిరెడ్డి, జొన్నకూటి సుబ్బారెడ్డి, మల్లెల రామిరెడ్డి పాల్గొన్నారు.

దర్శి టౌన్: రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, ఎంపీపీ జీఎస్ అచ్చారావు, దర్శి, దొనకొండ జేసీఎస్ కన్వీనర్లు కోటిరెడ్డి, జి. పోలయ్య, కౌన్సిలర్లు బాబు, మోహన్‌బాబు, వీసీ రెడ్డి, సొసైటీ చైర్మన్ వేమిరెడ్డి చెన్నా రెడ్డి, కొండవటి, అచ్చారావు, జగన్‌మోహన్‌రావు, విజయ్, శ్రీను, యర్రయ్య, రవి తదితరులు నివాళులర్పించారు. ఎంపీపీ జీఎస్ అచ్చారావు, డీఎల్‌పీఓ శోభన్‌బాబు, ఎంపీటీసీలు, సిబ్బంది పూల మాలలు వేశారు. దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, ఎస్సై రామక్రిష్ణ, గర్నేపూడి ప్రేమ్‌కుమార్, గోవింద ప్రసాద్ నివాళులర్పించరు. చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్ స్టీవెన్, కోటయ్యలు కమిషనర్ వై. మహేశ్వరరావు పాల్గొన్నారు,
బీజేపీ, టీడీపీ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

ముండ్లమూరు: జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, వేంపాడులో అంబేడ్కర్స్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో పోలీసులు యేసుబాబు నివాళులర్పించారు. వేదా ఫార్మసీ కాలేజీలో ప్రిన్సిపాల్ సుధాకర్ సాల్గొన్నారు.ఎస్‌ఐ ఎల్ సంపత్‌కుమార్, పాలెపోగు డగ్లస్, జనమాల పిచ్చయ్య, డీబీఆర్‌సీ నాయకులు దార్ల కోటేశ్వరరావు, జి. వెంకటరావు, వెల్లంపల్లి ఆంజనేయులు, సర్పంచ్‌లు జనమాల నాగేంద్రం, వి. గురవయ్య పాల్గొన్నారు.

తాళ్లూరు: అంబేడ్కర్ నగర్ యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేశారు. కాగడా వెలిగించి ఉత్సాహంగా పాల్గొన్నారు.

దర్శి టౌన్: తూర్పు వీరాయపాలెంలో పది అడుగుల విగ్రహాన్ని డీఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ కమిటీ సభ్యులు కె. బసవరాజు, ఎంపీపీ జీఎస్ అచ్చారావు, తహసీల్దార్ శ్రవణ్‌కుమార్, గోవింద్ ప్రసాద్, ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, ఎస్సై రామక్రిష్ణ, ముఖ్య అతిథులుగా పాల్గొని శుక్రవారం రాత్రి విగ్రహాన్ని ఆవిష్కరించారు.



దొనకొండలో పూలమాలలు వేస్తున్న ఎంపీపీ, సర్పంచ్



దర్శిలో నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ గోళ్లపాటి సుధారాణి, డీఎల్‌పీఓ శోభన్‌బాబు



ఉల్లగల్లులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రత్నరాజు



తాళ్లూరు:అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీ



బేస్తవారిపేట: బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మార్పీస్ నాయకులు



ఏబీఎం పాఠశాల వద్ద నివాళులర్పిస్తున్న దళిత నాయకులు, సీఐ, ఎస్సైలు



త్రిపురాంతకం: నివాళులర్పిస్తున్న ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, నాయకులు



పెద్దారవీడు: కలనూతలలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ కొర్ర భూలక్ష్మి



తర్లుపాడులో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్



వై. పాలెంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పుల్లలచెరువులో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేస్తున్న దృశ్యం



పెద్దదోర్నాల: పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సర్పంచ్ తదితరులు



కొనకనమిట్లలో అంబేడ్కర్‌కు నివాళి..



కొమరోలు : అంబేడ్కర్ కమ్యూనిటీ హాలును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంబాబు

పీఏసీఎస్ చైర్మన్‌గా గాలిరెడ్డి

పుల్లలచెరువు: పుల్లలచెరువు ప్రాథమిక వ్యవసాయ పరిపతి సంఘం చైర్‌పర్సన్ గా ఎ ఆలవాల గాలిరెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. డైరెక్టర్లుగా కొర్లకుంట జానకిరఘు, సంపతి వెంకట్రావ్‌లను నియమించారని గాలిరెడ్డి తెలిపారు. పురపాలక శాఖమంత్రి ఆదిమూలపు సురేష్, ఎఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలను తెలియచేశారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

మార్కాపురం డివిజన్

99516 02963 (మార్కాపురం)

99122 25435 (గిద్దలూరు)

Office mail : sakshiongads@gmail.com

సంక్షేమమే రెండు కళ్లుగా జగనన్న పాలన

కొమరోలు: పేదల సంక్షేమానికి రెండు కళ్లుగా జగనన్న పాలన సాగిస్తున్నారని గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు అన్నా వెంకట రాంబాబు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వట్టివేపమానుపల్లె, యర్రగుంట్ల గ్రామాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అమ్మ ఒడి, ఆసరా, చేయూత వంటి పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, వైస్ ఎంపీపీ షేక్ మౌలాలి, సర్పంచ్ బంగారు రత్నాలు, ఎంపీటీసీలు సుభాని, తిరుమలరాజు, వెంకటరమణ, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్లు బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, గోల్కొండ సుభాని, గజ్జలకొండ సుబ్బయ్య, వెంగయ్యచౌదరి, గోల్కొండ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో చిత్త శుద్ధితో ఉండాలి

గిద్దలూరు రూరల్. స్థానిక సీఐ ఫిరోజ్ సేవా పతకానికి ఎంపికైన సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో మంచి గుర్తింపు పొంది ఉన్నత పదవుల అలంకరించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత

యర్రగొండపాలెం: డీఎస్సీ 1998కు చెందిన 14 మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలను శుక్రవారం ఎంఈవో పి.ఆంజనేయులు అందించారు. తమ్మడపల్లి, గుర్రపుశాల, అమానిగుడిపాడు, గురిజేపల్లి, గోల్లవిడిపి, వెంకటాద్రిపాలెం, వీరభద్రాపురం పాఠశాలల్లో కొత్తగా నియామకమైన ఉపాధ్యాయులు చేరినట్లు తెలిపారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

యర్రగొండపాలెం: అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం ఎంఈవో పి.ఆంజనేయులు ప్రారంభించారు. కేంద్రాధికారి బి.హరీష్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సిబ్బంది కాశీవిశ్వనాథ్, వెంకటేశ్వర్లు, రవిబాబు, పీరావలి, కె.వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రారెడ్డి, తార్యనాయక్, రాంజీనాయక్, బి.ఆంజనేయులు, డి.ఆంజనేయులు పాల్గొన్నారు.

దర్శి టౌన్: ప్రమాదాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయక ప్రజల ధన, ప్రాణాలను కాపాడుతున్న అగ్నిమాపక సిబ్బంది కృషి అభినందనీయమని దర్శి సీఐ జె. రామకోటయ్య కొనియాడారు. అగ్ని మాపక వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దర్శి అగ్నిమాపక కేంద్రం అధికారి సీహెచ్ జాలయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో సీఐ రామకోటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని అగ్నిమాపక శాఖ ప్రాముఖ్యత వివరించారు. అనంతరం స్టాల్స్‌ను, కరపత్రాలను విడుదల చేశారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

ఉత్తమ సేవా పథకానికి సీఐ ఎంపిక

తాళ్లూరు: పోలీస్ శాఖలో రాష్ట్ర ప్రభుత్వం ఉగాది సందర్భంగా ప్రకటించిన ఉత్తమ సేవా పథకం తాళ్లూరు వాసి, సూళ్లూరి పేట సీఐగా పనిచేస్తున్న ఇడమకంటి వెంకటేశ్వర రెడ్డి ఎంపికయ్యారు. 1998లో హైదరాబాద్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పోస్టు పొందారు. సీఐగా కోవిడ్ సమయంలో అనే మంది బాధితులను ఆదుకున్నారు. గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కంభం: రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. జగనన్నే మానమ్మకం, మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోన హజరత్ గూడెం, కంభం సచివాలయం -1 పరిధిలో ప్రజాప్రతినిధులు, గృహసారథులు, నాయకులు పర్యటించారు. ఎంపీపీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాదిరిగా నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ప్రస్తుతం లేదన్నారు. జె.సి.యస్ మండల కన్వీనర్ డిషమున్నా, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, మహబూబ్ పీరా, వైస్ ఎంపీపి షేక్ హసీనా, వెంకటరామిరెడ్డి, శ్రీరాములు, డిష్‌బాబు, గంగారపు ఓబయ్య పాల్గొన్నారు.

